

కోకిల-ఖద్యోతము

నాదెళ్ల వెంకటప్పారావుగారు, బి. ఏ.,

(ఆంగ్లకవి 'విలియం కౌపరు' ననుసరించి)

తరుణ సహకార పల్లవాంతరములందు
నిలిచి దినమెల్ల శ్రావ్యమౌ లలితగీత
ములను గొంతెత్తిపాడి కోకిల యొకండు
సందెసమయాన నాకలిం జెందె మిగుల.

ప్రతిదినముఁ దాను చూచు ప్రవాళచయము
మొగముమొత్తి రుచింప కాపూట కేదొ
క్రొత్త యాహార మరయంగఁ గోర్కె పుట్టి
చుట్టుప్రక్కల కిటు నటుఁ జూచెఁ బికము.

అలముకొనుచున్న చీకట్ల యంతరమున
మినుకుమినుకున దూరాన మెఱయు నొక్క
మిణుగురుం బుర్వు గనిపింప మ్రింగ నూహ
నెగిరి పరభృత మద్దానియెదుట వ్రాలె.

అదియుఁ గోకిలయత్నంబు నరసి పలికె
సరస గంభీర మృదులభాషణము లొప్ప
"గాయకశిఖామణీ! నీదు గాన మన్న
నెంత చెవిఁ గోసికొందునో యెఱుఁగ వీవు.


నీదుగానంబు నెంతగా నేను మెచ్చి
సంతసింతునో నా దేహకాంతిఁ జూచి
సగము సంతోష మీవొందఁ జాలు నెడల
నన్నుఁ గబళింప నెంచియుండవు గదోయి.

సహజ మాధుర్యపంచమస్వరము నీకు
నైజ లావణ్యదీధితుల్ నాకు నొసఁగి
యంధకారంబు నలరింపు డనుచు మనల
కానతిచ్చిన యీశ్వరుం డతఁ డొకండె.

శ్రోత్రపర్వంబు నీపాట, నేత్రపర్వ
మస్మదీయ తనుద్యుతు లట్టి మనము
వైరభావంబు దవ్వులఁ బాఱఁద్రోలి
సఖులమై యుంట సకలేశు సమ్మతంబు"

ఈ యుపన్యాసమును నాలకించి పికము
మనసు మాఱుచుకొని వేగ వెనుకకేగి
మొగము మొత్తిన మామిడిచిగురులె తిని
యధికమైనట్టి క్షుద్బాధ నణచుకొనియె.





ఇక కావలసినదేమి?

(ప్రేమచందు వ్రాసిన దానిననుసరించి)

మాడపాటి హనుమంతరావు గారు

౧

గోపాలరావునకు ఆదాయము తక్కువగాను, వ్యయము హెచ్చుగాను ఉండుట సంభవించెను. చిన్నికుమారుని ఎత్తుకొని యాడించుటకొరకు ప్రత్యేకముగా నౌకరునొకనుంచుట కష్టముగా గానిపించుచుండెను. అయినను, బాలుని యారోగ్యముయొక్క అవసరములు కొంతవరకును, సరివారిలో మర్యాదగా నుండవలయునను తలంపులు కొంతవరకును, పనికత్తె జీతమును భరింప గోపాలరావును నిర్బంధించుచుండెను. పిల్లవానికి పనికత్తెతో ఎంతో మచ్చిక; నిముసమైనను దానిచంక వదలియుండడు. ఈకారణమువలన దానియక్కర మరింత అనివార్యమయ్యెను. పైకారణములుగాక మరియొకయంశముకూడ ఉండెను. మహాలక్ష్మి ఆయింటియందు మూడు సంవత్సరములనుండి పనిచేయుచుండినది. గోపాలరావుయొక్క ఏకపుత్రు నది కడుప్రేమతో పెంచుచు, ఆడించుచుండుటేకాక, గృహసంబంధమగు ఇతరకార్యములనుగూడ శ్రద్ధతో నిర్వహించుచుండెను. ఇట్టిదానిని అకారణముగ తొలగించుటకాని, తొలగించుట కేదేని కారణము కల్పించుటగాని గోపాలరావువంటి సత్స్వభావము కలవానికి దుస్తరముగ దోచుచుండెను. మొగమాట మాతని మానసమును సంపూర్ణముగ నాక్రమించి, మహాలక్ష్మిని పొమ్మనునంతటి ధైర్యమునకు ఏమాత్రము తావొసగజాలకయ్యె.

మహాలక్ష్మియొక్క వర్తనమునుగురించి గోపాలరావున కెంత మంచియభిప్రాయ ముండినను, రుక్మిణమ్మ మాత్రము భర్తతో నేకీభవించునది కాదు. మహాలక్ష్మి యిల్లు గుల్లచేయుచున్నదని యామెతలంపు. బజారునకుపోయి వస్తువులు తెచ్చుచుండునపుడు, రుక్మిణమ్మ తలుపునాటున పొంచుండి, కూరగాయలనుగాని, సంసారావసరములగు ఏవైన పదార్థములనుగాని అవతల ఎచ్చటనైన దాచుకొనుచున్నదేమో యని తొంగితొంగి చూచును. తెచ్చినసామగ్రులను పదిసారులు శోధించును, తర్కవితర్కములు సల్పును. "ఇంతేనా?" "ఏదర [illegible] తెచ్చినావు?" "అంతప్రియమైనదా?" యనుప్రశ్నలవర్షము మహాలక్ష్మిపై గురియుచుండును. మహాలక్ష్మి ఈప్రశ్నలకు తిరముగా, మిగులవినయముతో, [illegible] ములతో ప్రత్యుత్తరముచెప్పును. కాని [illegible] కొంతకోపోద్రేకము కలిగినట్లు కానవచ్చినప్పుడు [illegible] ము, పనికత్తెయు కొంతయావేశమునకు [illegible] నేది. ఒట్టుపెట్టుకొనును; ప్రమాణముచేయును [illegible] సాక్ష్యము నుల్లేఖించును: ప్రతివాదము సల్పును! ఈవ్యవహారమునందు ఎంతోకాలము గడచుచుండెను! ఇట్టినాటకము ప్రతిదినము ప్రదర్శింపబడుచుండెడిది. అయినను నాటకము సంపూర్ణప్రహసనాంతముగా గాని, సంపూర్ణ విషాదాంతముగా గాని యుండక, మహాలక్ష్మియొక్క ముఖాశ్రువులు కొన్ని నేలరాలుటతో సమాప్తమగుచుండెను. అదియే మంగళహారతి! ఇన్నికష్టములు సహించుచు పనికత్తె ఇంకను ఇంటియందే యుండుట రుక్మిణమ్మ అనుమానములకు దోహదము కల్గించుచుండెను. "కేవలము అబ్బాయిమీది అపేక్షవలన నిది యిల్లువదలక పట్టుకొని యున్నదని నేను నమ్మను, ఏదోలాభముకొరకే నిలచియున్నది!" అని యామె యనుకొనును. మహాలక్ష్మి వంటి కొద్దికులపుమనిషియందు ఉదారమును లలితమును నగు ప్రేమభావముండుట యసాధ్యమని రుక్మిణమ్మ యూహ!! నిజమేనేమో !!!

౨

ఒకనాడు దైనవేళయందు మహాలక్ష్మి బజారునుండి కొంచెము ఆలస్యముగా యింటికివచ్చినది. దారిలో ఇద్దరు కూరగాయలమ్ముకొను ఆడువాండ్రు ఎందునకో తీవ్రముగా పోట్లాడుచుండిరి. వారి సాహసోపేతయము, వారియుద్రేకపూరితమగు వాదవివాదము, వారిపరస్పర నిందాలోపము, వారొకరిపై నొకరు ప్రయోగించుకొను ఎక్కసెక్కెములు, వారిసాక్ష్యము,వారి ప్రతిసాక్ష్యము, వారి పూర్వకథల యుల్లేఖనము నిరుపమానములుగా నుండెను. రెండుదావాగ్నులు తీవ్రించి పరస్పరాలింగనము చేయుచుండెనని భావింపుడు! రెండు విషసాగరము లుప్పొంగి సమ్మిళితము లగుచుండెననియైన తలంపుడు!! ఎట్టిప్రశంసనీయమగు వాగ్యోగము! ఎట్టి ప్రభావవంతమగు వక్తృత్వము!! ఇరువురిలో ప్రతివక్తయు తనభావముల ప్రకటింపవలయునను నుత్సాహముకమువలన రెండవదానిమాట చెవినిబెట్టినట్టులేదు. మొగలయల్లిక, ఆభావగాంభీర్యత, ఆయుపమాన పరంక్రొత్త రాగ్తనములలోని తర్కమును వినినచో, అనూహ్యప్రక్క కాని మహాకవి యుండునా? ఆచిలుకగోరు ఉపలుకుల యానందమున నిమగ్నములై యుం చూచువారికి వీరివద్దనున్న వాగ్జాలప్రసరకు తరుగనిదిగా గానవచ్చుచుండెను! ఇదంతయు ఎందునకువచ్చినది? ఒకతెవద్ద కూరగాయల గొనవచ్చినవాడొకడు రెండవ యామెవద్ద వాని గొనినందునకు!

జనులు గుంపులు గుంపులుగా గూడియుండిరి. సిగ్గుమాలిన ఈవ్యవహారమును, ఇట్టిభాషను వినువారిలో ఎందరో యౌవనులు, చదువుకొనినవారుకూడ నుండిరి! ఎంత మంచివినోదము!!

మహాలక్ష్మికూడ ఈవినోదము ననుభవించుచుండెను. అంతలో తొమ్మిదిగంటల ధ్వని వినవచ్చెను. దానిమనము నావరించిన సమ్మోహనాస్త్ర ప్రభావము వదలిపోయెను! గబగబపరుగెత్తి ఇల్లుచేరెను!

దాదిరాకచూచి, రుక్మిణమ్మముఖము పెంచుకొని యనెను "ఏమే, బజారులో దారి దప్పితివా?"

మహాలక్ష్మి అపరాధము నొప్పుకొను ముఖలక్షణములతో, చూపుల నేల వాల్చి ప్రత్యుత్తరమిచ్చెను.

"దొరసానిగారూ, నా కెరుకయున్న పనిమనిషియొకతె చాలదినములతరువాత దారిలో కనుపడినది. మాట్లాడుటలో కొంచెము ఆలస్యమైనది"

దొరసానికోపము మరింతహెచ్చెను. "దొరగారికి కచ్చేరికి (ఆఫీసుకు) పోవువేళయగుచుండగా, ఈ సమయములో నీవు విహారము సల్పుచుంటివా?" యనెను. సమయమునుగ్రహించి, దాదిమారుమాటపల్కక, అబ్బాయిని చంక నెత్తుకొనియె.

రుక్మి: (మొగమెఱ్ఱ జేసికొని విదిలింపుతో) "అబ్బాయిని దింపండి, దొరసానిగారూ! మీరు నవ్విత్తే నుండె పగలను లెండి !!"

యజమానురాలి యీయాజ్ఞను నెరవేర్చుట దాదికవసరముగా దోచలేదు. ఆమెకోపమును జల్లార్చుటకు ఆమెయాజ్ఞను నిరాకరించుటయే ఉత్తమమగు నుపాయమనితోచెను. అబ్బాయిని అట్లే చంకనుంచుకొని ద్వారమువైపు నడచుచుండెను. రుక్మిణమ్మ తొందరగాబోయి, పిల్లవానిని దాది చంకనుండి లాగికొని యనెను "నీసంగనాచితనము చాలకాలమునుండి చూచుచున్నానులే. నాకీచమత్కారములు చూపవలసినపనిలేదు. మరెవరికైన చూపు కొల్లలు! కొల్లలు!!"

మహాలక్ష్మి అబ్బాయిని ప్రాణసమానముగా ప్రేమించుచుండెను. రుక్మిణమ్మకు ఈసంగతి తెలియుననియే దానితలంపు. రుక్మిణమ్మను, తనను బంధించుచుండిన ఏకపాశము ఏదైననున్నచో అది అబ్బాయియే అని యనుకొనెడిది. కఠినవాక్కులు ఈబంధమును సడలింపజాలకుండెను. తనను నౌకరీనుండి తొలగింతురని అది ఎప్పుడును అనుకొని యుండలేదు. కాని యిప్పుడు అబ్బాయిని బలవంతముగా చంకనుండి లాగుకొనినమీదట దాదికి సహనము తొలగిపోయెను. "అమ్మగారూ, నావలన అంత గొప్ప తప్పిదమేదియు జరుగలేదు. మహాఅయితే పావుగంట ఆలస్యమై యుండవచ్చును. దీని కింత ఆగ్రహపడుచున్నారు! 'ఇంకొకయిల్లుచూచుకోవే'యని స్పష్టముగా చెప్పగూడదు? పుట్టించినవాడు పిడికెడుకూడు పెట్టడా? కూలినాలి దొరకని కరువుకాలము కాదుగదా! అమ్మా" అని ముఖము చిట్లించుకొనెను.

రుక్మి: "నీవు లేకపోతే మాకుమాత్రము పనిసాగదా ఏమి! నీవంటి పనికత్తెలు పదిమంది తిరుగుచున్నారు!"

మహా: "చల్లగా ఉండండి, అమ్మగారూ. దాదులు పనికత్తెలు కావలసినంతమంది దొరుకుతారు. నాతప్పు మన్నించి సెలవిప్పించండి!"

రుక్మి: "ఈనాటివరకు పనిచేసినందుకు నీకు రావలసినజీతము లెక్కచూచుకో."

మహా: "నాకు రావలసిన పైకముతో అబ్బాయికి మిఠాయి కొని పెట్టండి."

ఇంతలో గోపాలరావు లోనికివచ్చి యడిగెను. "ఏమి సమాచారము?"

మహా: "అయ్యా! ఏమియునులేదు. దొరసానిగారు సెలవిచ్చినారు. వెళ్లుచున్నాను."

ఉత్తరకాలములో నున్నవాడు ఎట్లుముండ్లను తప్పించుకొనుచు నడచుచుండునో, మనగోపాలరావుకూడ అట్లే గృహసంబంధమగు చిక్కులను తప్పించుకొనుచు, తొలగి తొలగి తిరుగుచుండువాడు. కనుక కొంచెము కోపదృష్టితో ప్రశ్నించెను

"అసలు ఏమిజరిగినది?"

రుక్మి: "ఏమియు జరుగలేదు. నాయిష్టమువచ్చినది. ఉంచుకొనలేదు; ఉంచనన్నాను. ఎల్లకాలము ఉంచుకొందునని కరారుచేసితినా?"

గోపా: "సుఖముగా కుడిచి కూర్చుండలేక ఏదో యొక చిక్కు తెచ్చిపెట్టుకొనుచుందువు."

రుక్మి: "ఏమిచేయను? నాకట్టి నెత్తియున్నది. స్వభావమే యట్టిది. మీకు మహాలక్ష్మి ఇష్టమైనది కనుక మెడకు కట్టుకొనండి. ఇంటిలో దానియవసరము లేదు!"

ఇల్లువదలిపోవునపుడు దాదికన్నులు బాష్పపూరితములై యుండెను. అబ్బాయిని—కృష్ణమూర్తిని—ఒకసారి ఎత్తుకొని ముద్దుపెట్టుకొని మరిపోవలయునని హృదయము కొట్టుకొనుచుండెను. కాని ధైర్యముకలుగలేదు. నిరాశాపూరితమగు మానసముతో మహాలక్ష్మివాకిలిదాటెను!

౩

కృష్ణమూర్తి దాది వెంటవెంట ద్వారమువరకు పరుగెత్తెను. కాని మహాలక్ష్మి తలుపు బయటినుండిమూసెను. అసహాయుడగు బాలకుడు "మాచి, మాచీ"అని యేడ్చుచు క్రిందబడి పొరలాడసాగెను. రుక్మిణమ్మ అదమాయించెను; బుజ్జగించెను; ఎత్తుకొన యత్నించెను; మిఠాయి తెప్పించిపెట్టెదనని యాశచూపెను. బజారుకు తీసికొనిపోయి బొమ్మలమూటనిచ్చి వాగ్దానమొనర్చెను. ఈపద్ధతులలో నేదియు అక్కరకురాకపోగా, కోతిపేరు బూచిపేరుచెప్పి భయపెట్టెను. అన్నియు వ్యర్థములయ్యెను. "తుదకు రుక్మిణమ్మకు కోపమువచ్చి, పిల్లవానినేల చదికిలబడవేసి, గృహకృత్యములవైపు మరలెను. కృష్ణమూర్తిముఖము, చెక్కిలు ఎఱ్ఱబారెను కనురెప్పలుబ్బెను. ఏడ్చిఏడ్చి అలసియలసి, పరుండి నిద్రపోయెను.

'కొంచెముసేపు ఏడ్చి వాడే యూరకుండును' అని రుక్మిణమ్మయనుకొనెను. కాని అబ్బాయి నిద్రలేవగానే మరల "మాచీ," "మాచీ"యని దాదిపేరు జెప్పుచు ఏడ్వసాగెను. సాయంత్రమువేళ గోపాలరావు కచ్చేరీనుండివచ్చి, బాలునిస్థితిచూచి, విచారపడి భార్యను కోపదృష్టితో నవలోకించెను. పిల్లవానినెత్తుకొని యోదార్చుచుండెను. "మాచి" తనకొరకు మిఠాయితెచ్చుటకై బజారునకుబోయినదని నమ్మకము కుదిరినతరువాత, కృష్ణమూర్తి సమాధానపడి యూరకుండెను.

చీకటిపడగానే యాశిశువు మరల ఏడ్వసాగెను "మాచి, మిఠాయితెచ్చిందా?"యని. రెండుమూడుదినములీప్రకారము గడచెను. "మాచి" "మాచి"యని. యేడ్చుట అల్లరిపెట్టుటతప్ప కృష్ణమూర్తికి వేరపనిలేదు. నిముసమైనను వానిచంక దాయకుండిన యానోరులేనికుక్క, గూటిలో నెల్లప్పుడు గూర్చుండి కుయి, కుయిమనక వానినెప్పుడు సంతోషపెట్టుచుండినపిల్లి, వానికి కడు ప్రేమాస్పదమైన యాయొకరజాలని చిలుక,—ఇవియన్నియు తమప్రాముఖ్యమును గోల్పోయెను. బాలుడు వీనినికన్నెత్తియైన చూడడు. తనమీద అపేక్షపడునదియు, ఎత్తుకొని త్రిప్పునదియు, జోకొట్టి నిద్రపుచ్చునదియు, పాటలుపాడి నవ్వించునదియు,— నగుసజీవయగు దాదిస్థానమును పైవస్తువులలో నొక్కటియు ఆక్రమింప

నేరుపయ్యెను. నిద్రలో బాలుడప్పుడప్పుడు కలవరించి "మాచీ, మాచీ"యని యరచుచు మేల్కొని యేడ్వ మొదలిడును. ఒక్కొక్కప్పుడు ద్వారమువద్దకి బోయి "మాచీ"ని బిగ్గరగా పిలుచుచుండును. [illegible] చేయుచుండును. వాడుయుండు గదిలో నికిపోయి [illegible] గదులలోను వెదకుచుండును. 'మాచి' యెచ్చటకినవచ్చునని వానినమ్మకము! ఆగదిలోపు చేసి యుండినచో పోయి తట్టుచుండును! లోపల నది దాగియున్నదేమో యని వానియాశ. సింహద్వారము తెరచినప్పుడు వినరాగానే "మాచి" వచ్చినదేమో యనుకొని పరుగెత్తివచ్చును. [illegible] యీ శోకము కృశింపసాగెను. గులాబిపూలవంటి చెక్కిలు ఎండి పోయినట్లు కనిపింపదొడగెను. తల్లిదండ్రులిరువురు వాని యందహాసమునకై పరితపించుచుండిరి. చక్కిలిగింతపెట్టి బలవంతముగ నవ్వించినచో, ఆనవ్వు నిముసమునకంటె నిలిచియుండెడికాదు. పాలమీద వానికి ద్వేషము పెరిగెను. పంచదార [illegible] మువిూద అంతకంటెను. పండ్లుగాని, బిస్కటులు గాని వానికి రుచిగా నుండలేదు. "మాచి" పెట్టుచుండెడిప్పుడు వానికివస్తువులు మహారుచిగలవిగా దోచుచుండెను. ముద్దులు మూట గట్టుచున్న రెండుసంవత్సరములు దాటిన కృష్ణమూర్తి—నవనవలాడుచుండెడి యీ కోమల పు మొక్క—వాడ జొచ్చెను. సంజెట నెత్తికొని నే ఆనందము గొల్పుచుండెడి బాలుడు నేడు శల్యముల గూడుగా మారెను. రుక్మిణమ్మ బాలుని యీస్థితిచూచి లోలోన చింతించుచు తన తెలివితక్కువతనమును నిందించుకొనుచుండెను. తనపనియేమో చూచుకొనుచు ఖానఖానా (చావిడి)లో కూరుచుండు—ఏకాంతవాస ప్రేమముగల — గోపాలరావు ఇప్పుడు అబ్బాయిని [illegible] నుండి దింపజాలక పోయెను. ప్రతిదినము వానిని షికారుకై తీసికొనిపోవుచుండెను. ప్రతిదినము కొత్త కొత్త హల్వాలు పెట్టించుచుండెను. కాని యీ మొక్క వాడిపోవుచునేయుండెను. దాది యీ మొక్కకు సూర్య కాంతి. అట్టి సర్వపోషకమును గోలుపోయి మొక్క ఎట్లు నవనవలాడగలదు? మహాలక్ష్మి ఇంటినుండిపోయిన [illegible] నాడే మరియొక పనికత్తెనుంచిరి. కాని కృష్ణ మూర్తి దానిని 'దయ్యము'ను జూచినట్లుచూచి, దగ్గరకు [illegible] పరుగుదీసెను !

బాహ్య ప్రపంచమున "మాచి" కనబడనందున, కృష్ణమూర్తి, మానసిక ప్రపంచమున—ఊహాలోకము న—తరచుగా దానిని జూచుచుండును. అచ్చట నది తిరు గుచుండెను. అదే పూర్వపు ఆకారము : అవే ముద్దుమా టలు. అవే మనోహరములగుపాటలు; అవే తియ్యని మిఠా యీలు : అవే రాత్రిందివములు !! ఒంటరిగా కూర్చుండి "మాచి"తో సంభాషించుచుండును. "మాచీ, మాకు నాన్నకు ఎట్లా అనిపిస్తుందో," "మాచీ, అప్రూపలెందు తా" "మాచీ, నిద్రము వస్తున్నాతా" మున్నగువాక్య ములు పల్కుచుండెను. తెల్లవారగానే చెంబుతీసికొని దాదియుండిన గదిలోనికిపోయి, "మాచీ,మంచినీళ్లుతాగు" అనును! పాలగ్లాసుతీసికొనిపోయి గదిలోపెట్టి "మాచీ, పాలుతాగు" అని పల్కును!! మంచముమీద దిండుపెట్టి దానిపైన దుప్పటికప్పి, "మాచి, నిద్రపోతున్న -." అని వచించును !! రుక్మిణమ్మ అన్నము తినుచుండినప్పుడు పళ్లె ములు తీసికొనిపోయి దాదిగదిలోపెట్టి "మాచి అన్నము తింటుంది" అని చెప్పును !!! "మాచి" ఇక కనుపడ దని బాలునకుదోచెను. దాదిస్మరణమాత్రమువానికి సం తోషదాయకమైయుండెను. శిశువునందిప్పుడు బాల్య మునకు సహజమగు [illegible]తనము, హాటముపోయి, ఆస్థానమును సాధుత్వము, నిరాశయనునవి యాక్రమిం చెను. రెండువారము లిట్లు గడచెను. అది వర్ష కాలము. ఊరిలో జ్వరములు, దగ్గుపడిసెములు ఉండెను. కృష్ణ మూర్తి ఋతువు మార్పును సహింపజాలడయ్యె. రుక్మి ణమ్మ శిశువువిషయమై ఎంతో జాగ్రత్త పుచ్చుకొను చునే, యుండెను. స్నానలుకుడతా తొడుగుచుండెను. నీటిదగ్గరకు పోనీయదు. ఉత్తకాళ్లతో నొక్క యడు గైన పెట్టనీయదు! అయిననేమి? జలుబుచేయనే చేసె ను. జ్వరము, దగ్గ పడిసెము రానేవచ్చెను. !!

౪

ప్రొద్దుటిపూట. శిశువు మంచముపైన కన్నులు మూసి పరుండెను. రుక్మిణమ్మ మంచమువిూద గూర్చుండి బాలునియొడలి కేదో తైలము రాయుచుండెను. గోపాల రావు చింతాప్రదర్శకములగు చూడ్కుల కుమారునిపై బరపుచు ప్రక్కన చతికిలబడియుండెను. అత డీనమును భార్యతో నీవిషయమున మాట్లాడుట చాలవరకు మాను కొనెను. రుక్మిణమ్మపైన నతనికి అసహ్యము కలుగ [illegible]. కొమరునకువచ్చినవ్యాధికి మూలకారణము తల్లి యని యాతడు నిశ్చయించి, నేరము నామెపైననే వేసె ను. గోపాలరావుదృష్టి నామె [illegible]; అల్పబుద్ధిగలది; కోమలభావశూన్య!"

రుక్మి: (మెల్లగా) "ఇవాళ్ల పెద్దడాక్టరుగారిని తీసికొని వస్తారా? ఆయనవైద్యమువలన నాకుర్ర గట్టెక్కవల నేమో?"

గోపా: (ఆకాశము నావరించియున్న నల్లని మేఘముల వైపుజూచి) "పెద్దడాక్టరుకాదు సాక్షాత్ ధన్వంతరి వచ్చి నను ఉపయోగము లేదు."

రుక్మి: "అట్లైతే, ఇక ప్రపంచములో ఈవ్యాధికి మందే లేదా?"

గోపా: "ఒకటేయుండు; కాని అదిదొరకునదికాదు."

రుక్మి: "మీకెప్పుడు ఆశ్రమతప్ప మరొకమాటయే లేదు. మహాలక్ష్మి సంజీవిదెచ్చునా? అమృతభాండముతీసి కొని వచ్చునా?"

గోపా: "అది నీమనస్సునకు విషభాండమే యగుగాక, అబ్బాయి విషయమున నది అమృతభాండమే!"

రుక్మి: "ఈశ్వరుని చిత్తమునందు—ఈశ్వర వ్యవహారము నందు మహాలక్ష్మికి అంత ప్రవేశమున్నదేమో!— నేనెరుగను."

గోపా: "ఎరుగని పక్షమున—ఇంకను తెలిసికొనని పక్షమున—ముందు ఏడ్చెదవు! కడుపున చిచ్చుపెట్టుకొందువు !!"

రుక్మి: "ఛీ ఊరుకోండి, ఇటువంటి అశుభము నోట రానీ యవలదు. 'శుభము పలుకరా—అంటే ఏమో' యన్నట్లు—అవతలికి పోండి."

గోపా: నేనుపోతాను. కాని ఈవిషయమున నింద నీపైననే యుండునని నమ్ము. కృష్ణుడు ఆరోగ్యమును మరల కాంచవలయునని నీకిష్టమున్న పక్షమున— మహాలక్ష్మివద్దకు పో. దానిని బ్రతిమాలుకో; వేడుకో నీకొడుకు ప్రాణములు దానిచేతిలోనే యున్నవి!

రుక్మిణమ్మ [illegible] ప్రత్యుత్తర మియ్యలేదు. కన్ను లునూత్రము బాష్పములతో జవాబుచెప్పెను.

గోపా: "ఏమనెదవు, అయిదానిని పిలచికొనివత్తునా?"

రుక్మి: "మీరెందుకు—కాదు! నేనే పోయెదను."

గోపా: "అంతమాత్రము దయ చేయుము; నాకు నీమీద నమ్మకము లేదు. నీనోటనుండి ఏదైన నొకమాటకూడనిమాట వచ్చినయెడల అసలుకు నష్టముగా నుండును. రాకపోవునేమో?"

రుక్మిణమ్మ [illegible] ప్రత్యుత్తరము గా నొక తీవ్రదృష్టి [illegible] ప్రసరింపజేసి యనెను "నిజమే. అబ్బాయి జబ్బుపడినందుకు నాకేమైన విచారమున్నది. కనుకనా!—సిగ్గుచేత మీతోననలేదు కాని నాకెన్నియో సారులు తోచినది. దానియిల్లు జాడ నాకు తెలిసియుండిన యెడల నేనెన్నియో దినములక్రిందనే దాని పతిమాలితీసికొని వచ్చియుందును. నామీద కోప ముండినను, దానికి అబ్బాయి అంటే ప్రాణము. ఈదిన ముపోయివచ్చెదను. దానిచేతులుకాదు— కాళ్లుపట్టు కొనెదను. పుత్రభిక్షముపెట్టుమని యేడ్చెదను! ఏమిచేసి యైనను దాని బిలుచుకొని వచ్చెదను!

ఈమాటలు పలుకునప్పుడు రుక్మిణమ్మ కంఠముగద్గదికమయ్యెను. ఎంతో కష్టమున శబ్దములు పెదవులనుండి వెడలెను. గోపాలరావు భార్యదీనావస్థను సహానుభూతితో జూచి యనెను "నీవుపోవుట బాగుండదు. నేనే పోయివచ్చెదను."

౫

మహాలక్ష్మి, పాపము, ఈప్రపంచమున ఏకాకి. ఒకప్పుడు దానికుటుంబము గులాబిచెట్టువలె నవనవలాడు చుండెను. కాని కాలక్రమమున శిశిరఋతువు ఆకుల రాల్చివైచెను. ప్రతికూలవాతాహతి చెట్టును నాశనము చేసెను. ఇప్పుడానే [illegible]త్సవకరము చెట్టునకు స్మారక చిహ్నము ఈమిగిలినకొమ్మ—ఈమహాలక్ష్మి— మాత్రమే.

కృష్ణమూర్తి నాడెంచు నుద్యోగము దొరకిననాటి నుండియు, ఎండిపోయిన తుదికొమ్మకు ప్రాణమువచ్చెను. ఇది చిన్నచిన్న క్రొత్తనూకుల దొడగెను. నిస్సారమైన జీవితమున నొకింత ప్రకాశము కలిగెను! కటికిచీకటి

ముందు అరిష్టమున దారితప్పి తిరుగుచుండిన బాట సారికి సన్నని దీపకాంతి గోచరించెను! రాలురప్పలలో బడి కొట్టుకొనుచుండిన దాని ప్రాణము శిష్యుడు పుష్ప కోమలమగు పాదాలమున సంచరించుచుండెను!! దానికేమి యేమి ఇప్పుడు నిరర్థకముకాక సార్థకముగా తోచుచుండెను!!!

కృష్ణుని అమాయికపు మాటలు, మనోహరములగు వానిచేష్టలు, మహాలక్ష్మి హృదయమును వశముచేసికొనెను. కాని మనస్సులోని ప్రేమను దాచియుంచుకొనును. పల్లికి తెలిసిన ఆమె యమాయకత్వమునేమోయని మహాలక్ష్మిభయము. చాటుగా మిఠాయి తెచ్చి బాలునికి పెట్టి యానందించును. కృష్ణునకు దృష్టి తగలకుండ తాయెత్తులను రక్షరేకులను తెచ్చికట్టును. ఇతరులుచూడగా వాని కేతినవస్తువును పెట్టును. 'అబ్బాయి ఏమియు తినడే తినడని' యందరకు చాటును. వేయేల? మహాలక్ష్మిది స్వచ్ఛమైన మాతృప్రేమ! దానిలో ఆత్మానందముతప్ప స్వార్థము లేశమైనను లేదు!!

గోపాలరావుగారి యిల్లు వదలిననాడు నాటకశాలయందొక్కమారు అన్నిదీపము లారిపోయినప్పటియుం దుస్థితి మహాలక్ష్మి మనస్సున సంభవించెను. కన్నుల యెదుట అదియే ప్రదర్శనము; అదియే ఆట! చెవులలో అవే పాటలు!!

ఆనాడు దాని కేమియు తోచలేదు. రాత్రి ఎట్లోగడిపెను. ఉదయమున ఇల్లూడ్చుకొనుచుండగా, మిఠాయీ అమ్మువాని కేక వినవచ్చెను. వెంటనే చీపురు కట్ట పడవైచి హల్వాకొనబోయెను. "నేడు హల్వా యెవరికి కొనిపెట్టవలెను? నా యొడిలో గూర్చుండి ముద్దు ముద్దులు ముచ్చటలు నేడెవ్వరాడుదురు? హల్వా తినునప్పుడు కృష్ణునికన్నులందును, చెవులందును, శరీరము యొక్క ప్రతియవయవమునందును ప్రకటమగుచుండు ఆనందరసము ఈనాడు నాకెక్కడినుండి లభించును" అను భావములు తలంపునకురాగా మహాలక్ష్మి హృదయము బ్రద్దలుకాజొచ్చెను! అట్టిస్థితిలో "అబ్బాయిని చూచివత్తాము" అనుకొని యది చిత్తవిభ్రాంతితో నిల్లు వదలెను. సగముదూరముపోయి మరలివచ్చెను.

కృష్ణుడు ఒక నిముసమైనను మహాలక్ష్మి హృదయమును వదలకుండలేదు. నిద్రలో దానికి బాలు డేడ్చుచుండినట్లు వినవచ్చి యదరిపడిలేచును. ఒక్కొక సమయమున పూర్వము చేసినట్లు, కృష్ణుడు కర్రగుఱ్ఱము నెక్కి స్వారిచేయుచున్నట్లు తోచి పక్కున నవ్వును. ఇట్టి విచారించ్చకపోయి వాని చిలిపిచేష్టలు వర్ణించుచుండును. ఆ బాలుని పైగల ప్రేమ మహాలక్ష్మి హృదయస్థలమునంతను ఆక్రమించియుండెను. రుక్మిణమ్మ చూపిన నిరాదరణను సహించిన వ్యక్తియొకనకు అద్భుతముగాక ఫలమేది?

మహాలక్ష్మి ప్రతిదినము, "కృష్ణుని ఈరోజు చూచెదను" "రేపు జూచివచ్చెదను" అని సంకల్పించుకొనుచుండెను. ప్రతిదినము బజారునకుబోయి ఏవో ఆటవస్తువులనో, మిఠాయియో కొని తెచ్చుచుండెను. కాని సగముదూరముపోయి మరలివచ్చుచుండును. కొన్ని వేళల వాలుకు అనుకులుపోయి తిరుగును. "ఏమిమొగము పెట్టుకొనిపోదును?" అని యొకమారనుకొనును. "కృష్ణుడు అసలు నన్ను గుర్తుపట్టునా? పట్టకపోతే ఏమి చేయుదును? పిల్లవాండ్ర అపేక్ష నమ్మకమేమి? క్రొత్తదాదికలవాడైన మఱచివచ్చును. ఇట్టి భావములు గోలుసులై దాని కాళ్ళకట్టివైచుచుండెను!

ఈప్రకారము మూడువారములు గడచెను. చిరప్రయాణము చేయుచున్న బాటసారిహృదయమువలె మహాలక్ష్మి మనస్సెప్పుడును నిరుత్సాహపడియుండును. ఇంటిలోని వస్తువులెక్కడివక్కడనే పడియుండును! అన్నముమీదగాని బట్టమీదగాని ఆసక్తియుండదు! ఆ దినములలో ఇరుగుపొరుగువారు కొందరు కాశికిబోవు యత్నమునందుండిరి. పంజరమునుండి బయటబడిన పక్షి ఏదైన నొకమూల నాశ్రయము వెదుకుకొనునట్లు, మహాలక్ష్మి మానసము విశ్రాంతికై అటునిటు పరువులుపెట్టుచుండెను. అట్టిసమయములో కాశీయాత్రమాట దాని మనస్సునకు వచ్చెను. ప్రయాణయత్నములు చేసికొనెను.

హైదరాబాదు రైలుస్టేషనునందు యాత్రికులనేకులు గుంపులుగుంపులుగా గూడియుండిరి. కొందరు రైలు డబ్బాలలో గూర్చుండియుండిరి. కొందరు తమవారి సెలవులందికొనుచుండిరి. ఎటుచూచినను సందడిగానుండెను. పరమార్థము చూరగొనుటకై యాత్రకు బోవుచున్నవారిని

ఈ సమయమున గూడ ప్రపంచము వట్టిపోవుచునే యుండెను! 'నకిలీతోత్త రైలుకదలువారు చెవులలోపల కర్ణామృతముగా ఉండించవలెనని సుమా" యని పరమ గురువులు బోధించు మంత్రాలును, "స్టేషనులందువుండే స్టేషను మాస్టరు దావాచేయక మరచిపోవద్దు సుమా" యని శిష్యులకు బోధించు అన్నలును, "అప్పుడప్పుడు వ్రాయుచుండుటకు కలకత్తా రెండు పోస్టుకార్డులకైనా ఖర్చు పెట్టి కొనవలె"నని పిల్లలకు చెప్పు పెద్దలును, "పరమగురు సమయమునకు అందనియెడల నీవు స్వయముగా పోయిరావలెనని"ని ఖండితముగా సమాచారము చెప్పు యజమానులును ఎందరో యుండిరి! కొందరు మాత్రము ధ్యానించుచున్నలును, కేల జపమాలలను త్రిప్పుచుండిన వారును కానవచ్చుచుండిరి.

నన మహాలక్ష్మి యొక డబ్బాలో గూర్చుండి యనుకొనుచుండెను: "ఈ పెద్దమనుష్యులను ఈ సమయమున గూడ ప్రపంచవ్యామోహము వదలిపెట్టకపోయెనే. ఇప్పుడు కృష్ణుడు ఎక్కడ నుండెనో, ఎంత ఏడ్చునో ఎంతగోలపెట్టునో! నా యొడిలోనుండే అసలు దిగిరాకుండెడు. కాశీనుండి వచ్చిన తరువాత పోయి చూచివత్తాను: రైలు ఇంకా ఏందుకు సాగదు? ఉడక పోసినపోని ప్రాణముపోవున ట్లున్నదే!"

అంతలో గోపాలరావు రైసికలు చేతబట్టుకొని ప్లాటుఫారముపైన ఎవరినో వెదకుచుండినట్లు కాన్పించెను. అతని ముఖము వెలవెల పోవుచుండెను: ఆయనను చూడగానే మహాలక్ష్మి బండిలోనుండి తల యీవలకు బెట్టెను. గోపాలరావు అది కనుపడగానే ముందునకుపోయి ప్రశ్నించెను: "ఏమి మహాలక్ష్మీ! నీవుకూడ యాత్రపోవుచున్నావా?"

మహా:—"అవునండి, అయ్యా, ఇక్కడ చేయదగిన పని యేమున్నది? జీవనము లేదు. ఈ పాడుశరీరము ఎన్నడు పడిపోవునో. దేవుని ముఖము చూపు ఆధారము ఉండవలెనుకదా! అయ్యా, అబ్బాయి గారు బాగున్నారా?"

గోపా:—"నీవు యాత్రకు పోవుచునే యున్నావు. అబ్బాయి సంగతి విచారించి మాత్రము ఏమిచేయగలవు!—వాని క్షేమమునకై కాశీ విశ్వనాథుని ప్రార్థింపుచుండుము."

మహాలక్ష్మి గుండెలు కొట్టుకొనసాగెను. "అయ్యా, అబ్బాయిగారి దేహము బాగులేదా?" అని యడిగెను.

గోపా:—"నీవు మాయిల్లువదలిన నాటినుండి అబ్బాయి ఆరోగ్యము చెడినది. మూడువారముల వరకు "మామీ, మామీ" యని రాత్రింబవలు నిన్ను స్మరించుచు, మారాము పెట్టినాడు. ఇప్పుడు వానికి దినము జ్వరమే. అన్నము ముట్టుటయు నమలుటయు లేదు. మందు వాడినను ఏ యోగము కనుపడ లేదు. నిన్ను చూచియైన ఆరోగ్యము కుదురునేమో యనుకొని, బ్రతిమాలి పిలిచికొని పోదామని మీ యింటికి వెళ్ళి విచారించితిని. నీవు కాశీయాత్రకు బోవుచున్న వార్త తెలిసి వచ్చినాను. నిన్ను రమ్మనుటకు బుద్ధి యున్నది. కాని నీ విషయములో మేము చూపిన ఆదరణ ఏ మంత బాగుగా నుండినది? నిన్ను పిలుచుటకు ధైర్యము తోచుట లేదు. అంతేకాక, కాశీ పోనివాండ్రను పంపుట పుణ్యముగాని పోవుదానిని ఆపుట మెచ్చదగిన పని కాదుకదా. ఆయువు మిగిలి యున్నయెడల బ్రతుకగలడు.!"

మహాలక్ష్మి కన్నులు చీకట్లు గ్రమ్మెను. ఎదుటనున్న వస్తువులు నీటిమీద తేలియాడుచున్నట్లుండెను. విచిత్రమగు భయభ్రాంతి తోపసాగెను. "ఈశ్వరా! కాశీ విశ్వనాథా! నా కృష్ణుని ప్రాణము కాపాడుము తుచ్ఛమైనను నా ప్రాణములు నీ కర్పించుచున్నాను!!" అను ప్రార్థనావచనములు అప్రయత్నముగా మహాలక్ష్మినోట వెడలెను. కన్నుల బాష్పములు గారసాగెను. కంఠము చెడెను. "నేనెంత కఠినురాలను. పాపము. కృష్ణుడు ఏడ్చిఏడ్చి వ్యాధిగ్రస్తుడయ్యేనేమో. నేను చూచియైన రాకపోయితిని. రుక్మిణమ్మ దుస్స్వభావము కలదియని యనుకొందము. నోటిపట్టముదే యనుకొందము. అయినను అబ్బాయి నాకేమి యపకారము చేసెను. తల్లి యపరాధమునకు నేను కొడుకును—అమాయకుడగు శిశువును—శిక్షించితిని! రామచంద్రప్రభో! నా తప్పు మన్నింపుము!! అపరాధిని, మహాపాపిని!!" యను భావములు మెదడునందు పరువిడసాగెను. "అక్కటా! అబ్బాయికి నామీద ఇంత యపేక్షయున్న సంగతి నే నెరుగకపోయితిని! తెలిసియుండిన పక్షమున, రుక్మిణమ్మ తిట్టినను — మెడబట్టి

యింటినుండి వెంటవేసినను అక్కడనే పడియుండును. పాపము, ఎట్టి స్థితియందున్నాడో కదా" యని తలపోసి గోపాలరావును వ్యధతో నడిగెను:

"అయ్యా, పాలు త్రాగుచున్నాడా కాదు ?"

గోపా:—"పాలమాట యటుండనున్నా నా ! మంచము దిగిన నాలనుండి కన్ను లే తెరవడు."

మహా:—అయ్యో, నాయనా ! ఓకీ మాట, నా నాయను బిందెము దింపు, నాయనా, కాంబివానివు. దరి నాకు కాశీ గయలు లేవిక. త్వరగా దింపు. (గోపాల రావుతో) అయ్యగారూ, జట్కాబండి నున్న దేమో చూచి కుదిరించండి. నాకాళ్లు వడకుచున్నవి !"

మహాలక్ష్మి జట్కాబండిలో గూర్చుండెను దాని లో బండ్లు అడ్డముగా నిలిచియుండెను. జట్కా గ్రమము ముందుకు నడువసాగెను. ప్రయాణికులు కొందరు గుంపులు గుంపులుగా మార్గమున పూగియుండిరి. మహాలక్ష్మి కీయాటంకములు కోపము, విసుకు తెప్పించు చుండెను. సుగ్రమునకు రెక్కలు వచ్చినచో సంతసించి యుండెడిదేమో. గోపాలరావుగారి యింటి సందు సమీపించెను: "దేవుడా క్షేమముగా నుండుము" అను మాటలు మాటిమాటికి నోట వెడలుచుండెను !

బండి సందులోనికి ప్రవేశించగానే ఏదో రోదన ధ్వని వినవచ్చెను. గుండెలు పగులసాగెను. తల తిరుగ సాగెను. సముద్రమున బడి మునిగిపోవుచున్నట్లుండె ను. జట్కాలోనుండి క్రిందికి దుముకదలచెను. ఆ రోదన ధ్వని ఆ తెవారింటికి బోవుచున్న దొక శ్రావణ మాస సిసి ప్రాణములు నిలుచుబడెను!

ఇల్లు ప్రవేశించినది. మహాలక్ష్మి భయముతో చ్చి మంచముపై పడదెను. అంతయు నిశ్శబ్దముగా నుండెను. వంటవాడు కూర్చుండియుండెను. మహాలక్ష్మి దుఃఖముతో లోనికి బోయెను. క్రొత్తదాని ఏడుపు వినుచు చేయుచుండెను. రుక్మిణమ్మ తనగదిలో నొకతెలో కూర్చుండబెట్టుకొని, తలుపునకు కూడ నిలు చించి—దుఃఖము: నిరాశ—ఈరెండును కలిసి చూపుతో—ఉండెను.

మహాలక్ష్మి రుక్మిణమ్మ యొడినుండి కృష్ణుని ఎత్తుకొని, నీరు నిండియున్న కన్నులతో ననెను: "నాయనా, కృష్ణమూర్తీ, కన్నులు తెరువు."

బాలుడు కన్నులు తెరిచి, తెండుని మునుపు లవలె నిశ్శబ్దముగా తన్నెత్తుకున్న మనిషి ముఖము తేరిపార చూచుచుండెను. తరువాత వెంటనే దాని పెనవేసి కౌగిలించుకొని యనెను: "మాచి వచ్చింది! మాచి వచ్చింది!!"

కృష్ణుని పచ్చబారినమోమున కాంతి పొడసూపెను. ఆరిపోనున్న దీపమునకు తైలము దొరికెను. ఇక కావలసిన దేమి ?




ఆశాభంగము

దువ్వూరి సాంబమూర్తి గారు

పసిడిగిన్నియం బోసిన ప్రణయమధువు
గాంచి యెంతో మురిసితినిగాని గ్రుక్కెడైన త్రావంగ లేనైతి అక్కటకట
అంత పెదవులకందియు నందరాని
నాదుచక్కనిమధుపాత్ర నాయెదుటనె
పెరికి నేలకు గిరవాటు పెట్టినారు

నాటిమొదలు హృదయమున నాటుకొనిన
చింతచే బ్రతుకంతయు చివికిపోయె
తొడిమి తెగిపోవగా జారి పుడమిబడిన
పూవుచందమున నోలేక తీవలన్ని
విరుగగా నేలపడియున్న వీణవలెనో
ఇంపుచెడి యొంటిగా చీకటింటిలోన
తిరుగులాడుచుంటిని ప్రభూ! దిక్కుమాలి.



దివ్యయాత్ర

పెనుమర్తి వెంకటరత్నము నాయుడు

౧

చామాయ చాయగలవాడు. కమలములవలె నున్నను లేకపోయినను నందము లొలుకు నేత్రములు. హృదయమార్దవము నేత్రచ్ఛాయలలో విహరించుచున్నది. ముఖ వికాసమునందు చింతామేఘము లున్నను, బాహ్యప్రకటనమంత బాగుగయుండలేదని యనవచ్చును.

'ఇరువదేండ్లుండునేమో! ఏమిచిత్రము! ఆనందధామమున దిరుగు నీవయౌవనసంత వేళల నీవిరాగితావృత్తియేమి? ఆహా! ఆనడలలో సౌందర్యదేవివదనచ్ఛాయ లధ్యయనము చేయుచున్నవి.'

అని విజయపురిలోని యౌవనతమున గుసగుసలు బయలుదేరెను. ఆమూగిన గుంపులో నాకుమారునిం గని ముగ్ధులైనవారు తరుచు. వెన్నవంటి వారి హృదయవృత్తి ద్రవీభూతమై, అసహజమైన యౌయౌవనాతిథివేషమున నానందముతోంగూడిన దుఃఖాశ్రువుల వెలిపెట్టినది.

నవయౌవనుండగు నాయోగి తను నీక్షించు నాకామినీబృంద ముగ్ధావలోకనములకుం బరాఙ్ముఖుండై, మాటాడక రాజవీథినుండి ప్రశాంతగంభీరము నడచిపోవుచుండెను. తన ప్రియగాలిచే బోకిరహాతము బాపుకొనుచు నొక విహారపట్టె నడవిడెను. ఆకసమున మబ్బులు కాసుక మ్ముకొనుచుండెను.

౨

శిశిరుడు చిన్ననాటనుండియు బొమ్మల పెండ్లిండ్లు చేసి వినోదించుట యపారమగు నానందమూలకమగు. ఆశైశవసామ్రాజ్య పట్టాభిషిక్తమైన శిశిర తన కాలమంతయు నీరకముగ ఆటపాటలలో వినియోగించుచుండెను.

కలవారి బిడ్డయగుటచే శిశిరకు చెలిమికాండ్రు, చెలికత్తెలు అనేకులుండి, యాకెతో నాడుకొనుచు తమ యానందరసమున కుత్పత్తి స్థానమైన శిశిరకుమారిక యెడ నతిసౌహార్దము తో మెలంగుచుండిరి.

కాలము గడచినది. శిశిరకు శైశవలీలలలోని వ్యాపారము లనుభవనీయములగుటకుం గాలపురుషుడు యౌవనశంఖము నూదినాడు. చెలిమిచేయువారెల్లరు పెద్దవారై యెవరిత్రోవ వారు గనుగొనిరి. కాని అందరిలోన శిశిరకు వసంతునిమీద ప్రేమ యగాథ

ము నపహరించును. శిశిరనువిడిచి వసంతుఁడుం డలేఁడు! వసంతుని వీడి శిశిర యుండలేదు. బాల్యమునాఁడే నాటుకొని నల్దిక్కులకు వాసనలు చిమ్మిన యీతీఁగె పూచి ఫలసంతతముగ కాలమానన్నమైనది.

వసంతుఁడు పేదయింటివాఁడు: పూట గడువని చినకేన. కాని యతనిహృదయము శిరన్నదినలె నైర్మల్యభాగధేయము.

3

శిశిర కిప్పుడు పదుమూఁడవయేఁడు మన్మథుఁడు సానపట్టిన యౌవనమూర్తి సౌందర్య నిధానమైనది. శిశిర ప్రతిదినము పూఁదోఁటలోని కేఁగి తోఁబుట్టువువోలె నొకచిఱు మల్లెతీవను పెంచుచుండెను. ఆమల్లె దినదిన ప్రవర్థమానమై, గుబురుకొని యున్నది. శిశిర ప్రతిసాయంతనము మల్లికామంటపమున నాసీనయై, చదువుకొనుచుండును. మలయపర్వతమునుండి వీతెంచు గాలికెరటము లామూర్తికి శైత్యము ప్రసాదించి భావసమాధికిఁ గొంపోవును. శిశిర యీనాఁడా మల్లెపొదకడ శయనించియున్నది. దక్షిణమునుండి గంధవాహుఁడామెను గుశలప్రశ్న చేసి మందగమనుఁడై పోయెను. శిశిరకు నిద్దురవచ్చెను. జగన్మండలమంతయు నామెకుదృశ్యమైనది. ఆజగత్తున నొకమహత్తరమగు తేజఃఖండము దిగంతములకుఁ బ్రాకి వెలుఁగుచుండెను. ఆ తేజస్సున నొకయవ్యక్తమూర్తి యామెకుఁ బ్రత్యక్షమయ్యెను. ఆమూర్తినిజూచి యామె తన్మయతనొంది దివ్యైక స్రవంతిలో మునిఁగెను. మరల నొకగాలితరఁగ మల్లెపై సోఁకెను. క్రూరదంష్ట్రావికృత హాసములతో నొకభయంకరవ్యక్తి శిశిరకుఁ గనఁబడెను. ఆతఁడు తన కృపాణమునుజూపి బెదరించుచుండెను. శిశిర చలించెను. కనులు తెరచెను. మల్లెపొదనిలువున మాఁడిపోయెను. మొత్తఁదనపు సిగారములన్నియు ప్రళయవారిధిలోఁ బడెను. శిశిర మూర్ఛిల్లెను. భయము లేదని యొకయవ్యక్త ఘోషము విని యామె తెప్పిఱిల్లెను.

౪

వసంతుఁడు పేదవాఁడని, శిశిరమనోరథము శూన్యము గావింపఁబడినది. వారిదంపతిత్వము నైష్ఫల్య కృపాణముచే ఛేదింపఁబడియెను. శిశిరవివాహము జరిగినది. ఎవరో బందుగులలో నొకరిని గట్టిరి. కాని శిశిరహృదయములో 'భయములేద'ను నిర్ఘోషము పెళ్లివారివాద్యఘోషములలోఁగూడ మ్రోఁగుచుండెను. శిశిర కానందవాహినిలోని కెరటముల చల్లఁదనము గాన రాలేదు. పెళ్లివారందరును పుష్టిగా తుష్టిగా భోజనములుచేసిరి. ఈదాంపత్యము చాలా బాగున్నదని వినుతించిరి.

'శయనముపగతేఽయం కౌముదీమేఘముక్తా
జలనిధి మనురూపం జహ్నుకన్యావతీర్ణా
ఇతిసమగుణయోగప్రీతయ స్తత్రపౌరాం'

అని కాళిదాసునిశ్లోకము చదువుకొనిరి. తిమ దేహము తామేయెఱుఁగని యీ పెండ్లియుత్సవములో వసంతు డెక్కడకు పోయెనో యెవరెఱుఁగుదురు? ఎఱుఁగవలయునన్న నవసరమెవరికి?

౫

శిశిరకు నిరాశ మైనది. కమలముల కు ...వైనది. ఆ నిద్దపుఱేకులు వాడిపోవుచున్నవి.

*   *   *   *

శిశిర మంచము పట్టినది. దిన దినము కార్శ్యమాపెయంగములతో చెలిమిఁజేయవచ్చుచుండెను. ముఖము పాండురమై వివర్ణమైనది. దేహమున రక్తచ్ఛాయ క్షైణ్యము భజించుచుండెను.

వ్యాధిముదిరి భయంకరమగు సన్నిపాతము క్రింద మారినది. వైద్యులు యావచ్ఛక్తిని పనియోగించి పోయవలసినమందులుపోసిరి. బంధుమిత్రులయొక్క ఆశలు చితికి చీలికలైపోయినవి. నేటి కిరువదిరోజులు గడిచినవి. ఇఁక రెండుమూఁడుదినములలో వ్యాధి తిరుగుననిరి. భగవంతునిమీఁద నాధారమువేసిరి. నేఁడు జ్వరము తీక్ష్ణముగానున్నది. శిశిర మంచమునుండి లేచి లేచిపోవనారంభించెను.—

'ఓ కరాళమూర్తీ! రమ్ము! భయములేదు! నీ కత్తి నాకిమ్ము! నేను కత్తితో నాట్యమాడెదను. కత్తుటిలో అమృతము చూపించెదను. నేఁడు విశ్వమాత పిలుచుచున్నది. అదుగో! వసంతుఁడు, మాధవుని మధురమూర్తి! చిరునగవు చేతులు చాచి పిలుచుచున్నాఁడు. పూల నవ్వులుగురియుచున్నాఁడు. మృత్యుదేవి నావసంతుని భయపెట్టుచున్నది. బలె! సెబాసు! మృత్యుదేవి పాఱిపోవుచున్నది. ఓ మృత్యుదేవీ! రమ్ము! ఆడుకొందమురమ్ము! వసంతా! రమ్ము! మృత్యుదేవితో ఆడుకొందము.—అదిగో నామాత! విశ్వమాత! జగద్ధాత్రి! పిలుచుచున్నది. వసంతా! రమ్ము కత్తులరథములో పోవుదమురమ్ము!— భయములేదు! నామల్లెతీవ మాడిపోవలేదు! రా. ఇటురా. నిన్ను మా మృత్యుమాత చేకొట్టించెదను. అదిగో! ఆనందనోద్యానమున వసంతుఁడు పిలుచు చున్నాఁడు. కోయిలలు పాడుచున్నవి. రా. పో. పో' అని ప్రలాపింపసాగెను.

౬

ద్వార దేశమున గీతము వినఁబడెను. శిశిర కాయాసముపుట్టెను. ఝంఝామారుతము తీవ్రముగ వీచెను. చెట్లు ఝల్లుఝల్లుమని విఱిగిపడుచుండెను. ఆకాశమున కారుమబ్బులు క్రమ్మి లోకమున చీఁకట్లు పెర్చెను. భిక్షువు గీతము పాడుచుండెను.

గీతి

"ప్రళయానిలంబులోఁ బ్రాయంబు మ్రోఁగె
విలయాగ్నిలోనఁ దేనెలు పొంగిపోయె
కారు మబ్బులలోన కాంతి పుంజములు
దిగనంతవీథిలో సాగసి పోయినవి
ఆనందలోకాన నవిగో పికంబు !
శాశ్వతప్రణయ సంచార గీతులుపాడు"

శిశిర తటాలున లేచి పరుగు పరుగున వచ్చినది. భిక్షువు గీతముపాడుచునేయుండెను. శిశిర భిక్షువు కడకువచ్చి బాహు వల్లరులు సాచినది. భిక్షువు కంఠమున గీతము మ్రోఁగుచునేయున్నది. ప్రళయ ఝంఝా

నిలంబుగేని సముద్రమున తుపాను పుట్టెను.
అనరిష్వా మునుంగి పేకముగు దివ్య తేజము
మిన్నుముట్టెను. సముద్రము పాడెను.
"తేనెగాలులు తేలి పాడాము
పూవుతోటలు పారలివ్వాము.

దివ్యయాత్రికులాయి దేవకన్యలు
సాగరగీతముల్ పాడవేడ్డాము"
దేహనిర్మితియగు పంజరము నుండి
యెగిరిపోయి వసంతుని నాశ్రయించినది. పంజ
రము శూన్యగీతుల బాహిరిల్లినది.



*తృష్ణా గీతము

విశ్వనాథ సత్యనారాయణ గారు

'ఇది మహావర్షఋతువుపై నీసిశానమాత్ర
సమయము భీకరమయ్యె నామనసు
నీభయంకరరూపమ్మునే వరించు
నేయగాధమ్ములోదిగునో! యిదేమి?'

'నాదు దుఃస్థగని నిశానలిననేత్రి
కనుల వెంట బాష్పమ్ములు కార్చదొడగె
నాకును భయమ్మొగలిగెడు నామనస్సు
మాత్రమేటికో చీకట్లు మలచుకొనెడు.'

'గాఢతిమిరంపు దుప్పటికప్పుకొనియె
చలికి బెదరినదనంగ నిశాలతాంగి
ఆముసుంగులోకి నన్ను రమ్మనుచునున్న
దటకు పోవలెనని నాకు నాశమొందు.'

'ఈతమశ్శీల శర్వరి యెల్లలోక
మావరించెను వర్షంబులంతకంత
కధికమై యుప్పెనంబోలె నలముకొనియె
ప్రథితమార్గంబులను పరీవాహసమితి'

'కడగియుఱిమిన జీవలోకంబులెల్ల
బధిరితంబౌనో పిడుగులుపడి జగంబు
సమసిపోవునో యిట్టివర్షంబుకతన
ప్రలయజలరాసి లోకంబుపైనబడునో.'

('వర్షరాత్రి'నుండి)





ఒక రోమనుని దేశభక్తి

చిల్లరిగె శ్రీనివాసరావుగారు, బి. ఏ. (ప్రధానాచార్యులు: ఆంధ్రజాతీయకళాశాల)

ప్రాచీనకాలములో రోముపట్టణము ఇటలీదేశములో ననేకరాష్ట్రముల మధ్య నొకటైయుండిన రాష్ట్రము. పూర్వకాలములో నేదేశములోనైనను పట్టణరాష్ట్రములే యుండెడివి. అయినను మనము చెప్పబోవుకథనాటికి చుట్టుప్రక్కలనుండెడి రాష్ట్రములపై నీరోనుపట్టణరాష్ట్రము అధికారము చేయుటకు సాగింప నారంభించెను. అందుచేత నీనిరంకుశత్వము తక్కినరాష్ట్రములు సహింపకుండెను. ఎటులైన దీనియధికారమును పడద్రోసివేయవలెనని తక్కినరాష్ట్రము లుపాయము లరయుచుండెను. ఇక తామందరునుగలిసి దీని నంచింపకున్న క్రమక్రమముగా లోబడిపోవుదుమని వానికి భయము తోచి యొకకట్టడి కట్టుకొని రోము నాక్రమించెను. సైన్యములను గూర్చుకొనివచ్చి పట్టణముచుట్టు ముట్టడించెను. అట్లు వచ్చినవారు లాటినులను తెగవారు. వారల నెదుర్కొనుటకు రోమనుసైన్యము కదలి నడచెను.

రోమను సేనాపతు లిద్దఱు. వారిని కాన్సలులని పిలుతురు. వారిద్దఱును మహావీరులని పేరొందినవారు. అందులో నొకనిపేరు టిటసు మాంలియసు. వీనికి టార్క్వేటసు అను మారుపేరుకూడ గలదు. వీని కీబిరుదునామ మొక కారణమున లభించినది. వీడు గాలులని యొక తెగవారిలో నొక మహాకాయుండగు యోధుని బరిమార్చి వానిమెడలో టార్కు అను నొకబంగారు కడియముండగా దానిని లాగుకొని తాను విజయచిహ్నముగా నెప్పుడును ధరించెడువాడు. రెండవవీరుడు పబ్లియసు డెసియసుమసు. వీడు సంపూర్ణ సేనాధిపత్యము వహించకమునుపే తనయుద్ధకౌశల పరాక్రమములచే కాన్సలును పీటమినుండి రక్షించియుండెను. ఇట్టి వీరపురుషులిద్దఱును తమసైన్యమును విసూవియసు పర్వతప్రాంతమునకు శయ్యమునకై గొనిపోయిరి.

ఇక నాకాలపు రోమనులు మనవలెనే చచ్చిపోయినవారి సూక్ష్మశరీరములు పితృలోకమునకు బోవునని నమ్ముదురు. వారిపితృదేవతలు 'దేయిమానిసు'లని పిలువబడుదురు: అనగా దేవతలకును మనుష్యులకును మధ్యరకమువారని వారి యుద్దేశముకావచ్చును. అయితే వారి పితృలోకము ఊర్ధ్వలోకముగాక అధోలోకముగా పరిగణింపబడుచుండెను. ఆ అధోలోకము ఈవిసూవియసు పర్వతప్రాంతముననే యుండెనని వారియభిప్రాయము. వీరిసేన విడిసినసమీపముననే యదియున్నదని వారియూహ. ఇంతేకాక ఆనాటిరాత్రియా

రము, నేనుఁ బిచ్చికథట సమాజమునఁ జేరనున్నను, వారిలోని కలి ప్రచారమునకుఁ బనికివచ్చునట్లు కృతకృత్యులయ్యెను. సత్రిశిక్షణము యువతులకు నేర్పుటయు చూచిన నన్నుఁ, ప్రేమపూర్వకముగ యుపకారార్థము కాలిని పెంచిన మొదలిడినని నమ్మి, కార్యసాధనమున విజయము గాంచినదని చెప్పుచున్నది. కావుననే చిన్ననాటనుండియు కార్యమున కర్హురాలై సంచరించిన పిల్లవాని చేతనుండియు స్వరాజ్య మైన సహాయమునఁ బొందెను. విశ్వనాథుని ముందు గలుగనున్న శుభములను సూచనగ వీరితోఁ గూడి కాలము నుండి విడివడియున్న వీరి ధర్మపత్నికిని వీరికి నిచటఁ దిరిగి సమాగమమును,ఐక్యమును గలిగినవి. ఈదంపతులకు సర్వ శుభములు చేకూఱునుగాక!"

శేకథ్రుని వచనముల కామోదించుచు, సరోజిని దేవి యాత బిచ్చికి సేవమందిరములో పార్వతి సకల యోగ్యతల యువతీరత్నమని యిట్లు వాక్రుచ్చెను:—

"దైవముపై నమ్మికతో యీమెయిలు సేవాకార్యముల నిర్వర్తించెను. ఈసంవత్సరమునఁ బార్వతికి గలిగిన సాంసారిక కష్టములను సహించి యుండుట సూచించెదను. హిందూదేశమున, కోడండ్రు వెలివేయఁదు దేశమని వ్యవహరింపవచ్చును. అందులోను తెలుఁగువారి కోడండ్ర మగువేము ఎక్కువెక్కువ పాలగుచున్నాము. ఇట్లనుటవలన ఆంధ్రులు దుష్టులని నామతముగాదు. వారు భరతఖండమును జిరకాలమేలిన రాజులసంతతివారు. ఉదారతాచిహ్నములు వారిసుగుణములం దిప్పటికిని గానవచ్చుచున్నవి. మతసాంఘికాది విషయములందు వీరు ప్రస్తుతము మా దేశమున ముందడుగు వేయుచున్నారు.

"పార్వతీ విశ్వనాథులు, తమ బాల్య కాలము నుండి కలహములచేఁ బ్రత్యేకముగ నుండిన సంసారము నేఁటికి ప్రదేశములందు నొక్కటిగ జేరి, సమాగమము నొందిరి. యిప్పుడొక్క క్షేత్రభూమి నుద్ధరించుటకు నున్నారు. నాకుఁ దెలిసిన దినదంపతులు విచిత్రచరిత్రము ప్రబంధముగ నిబంధింప నున్నారు. దైవము వీరిని సర్వైశ్వర్యములు నొసంగవలయును".

నల్లనివిూసము గడ్డమును బంగరు కనుచ్చాయయు కలవింత యందము మొసఁగ, ఋషితుల్యుని వలెఁ దేజరిల్లు విశ్వనాథము, తన కొసఁగఁబడిన పసిఁడిపతకము నందన పూర్వకముగనందుకొని, సతీతిలకము చేరి నుంచెను. స్వదేశి చీరధరించి, రమ్యముగఁ దెల్లని పూవులచె నాచేను నలంకరించిన పార్వతి, సరోజినీదేవి యొసఁగిన పుష్పహారమును తమ యభిమానపుత్త్రిని పిలిచి, ఆనిని మూలమునఁ బోయినను పావనమైన మాతని చిన్ని చేతులతోనె మరల తనకు లభించిన చిరకాల సఖియైన ముగ్రి కరము తనకుఁ జాలుననియెంచి, ఇప్పుడు తనకుఁ బానితో శికముగ నీయఁబడిన రసలయందమును పవిత్రమార్గమునకు మరలిన బాలకుని చిన్ని వ్రేళ్లఁబెట్టి ముద్దుపెట్టుకొనెను. తన మెడలోని పుష్పహారమును, వ్రేలియుంగరమును జూచుకొని బాలకుఁడు మురియుచు తల్లిదగ్గఱ గూర్చుండెను.

కాకతీయాంధ్రలక్ష్మి

సముద్రాల వేంకటరామానుజాచార్యులు గారు

ఇది గాదు కల్పనాకథ, యిది క్రొత్తది గాదు ప్రకృతియిల్లను సాగియున్న
చదువరి! రోళ్లను రోకళ్లఁ దెలుపఁబడనున్న ప్రాఁబురాణమెనుమన్న.

౧. ఏకోరకు గష్టమొనరించి నీదు పెద్ద, లేపరమభాగ్యములను గడించినారో
వ్రాసియున్నారలిచట సువర్ణములను, చదువరీ రమ్ము త్రవ్వితీసెదవుగాని.

౨. విమలగోదావరీవీధి విద్యానాథ కవి, సల్కునాటలంకారసమితి
కవిసోమనాథు డకరరూపమున మహా, శైవగాథల వెదచల్లునాడు
దోసిళ్ల కొలఁది నాంధ్రులకెల్ల హరికథా, మృతము పోతన సమర్పించునాడు
ఆంధ్ర రాజన్య శౌర్యప్రతాపాగ్నులు, విమతకాననముల వ్రేల్చునాడు
మహిత కాకతీయాంధ్రసామ్రాజ్యలక్ష్మి, విభవగీతల జగమాలపించునాడు
పాలుగొనలేని పాపము వాపికొనెదు, జీర్ణశేషము లైన దర్శింపరమ్ము.

౩. తెనుగుపోటరుల వెచ్చనినెత్తురేఱులు, పొంగిపొఱలినట్టి పుణ్యభూమి
తెనుగుబాసకు తీరు తియ్యముల్సవరించి, చనువిచ్చి పెంచిన జన్మభూమి
పలుతెఱంగులగుగిరుల కాశ్రయమిచ్చి, దిక్కుల కంపిన దివ్యభూమి
కోరువారలకెల్ల కొంగుబంగారమై, గారవించిన యట్టి కర్మభూమి
గౌరవము కట్టుకథలైన కమలవలసి, కాలగర్భములోపలఁ గలియుచున్న
కాకతీయాంధ్రలక్ష్మిని గాంచకుండ, గన్నులుండియు గ్రుడ్డివి గాకు మోయి.

౪. ఆసేతుమగధదేశాంతర ముజ్జ్వాత, లూపు నాంధ్రపతాక మూగెనిచట
అల్లారుముద్దుగా నాంధ్రశిల్పకళాస, రస్వతికేసె సర్తనమునిచట
మనుమసిద్ధికయి తిక్కన రాజరాజేశ్వ,రునితోడ సలిపె మంతనము నిచట
స్వస్థానగౌరవస్థాపనమ్మున కాంధ్ర,శూరు లుత్తమగతుల్గోరి రిచట
ననుచుఁ దత్రత్యజనము నోరార నెనర, మెసఁగ వేశ్వేరఁజూపి వర్ణించుచుండఁ
గన్ను లున్నందులకు వానిఁగాంచి పొగడ, నోచుకొనకున్న నీవు—ఆంధ్రుడవు కావు.

మహాసభకువచ్చి యుంగరమును గోలుపోయునా? యని విశ్వనాథు డాలోచింపఁ దొడఁగెను.

ఈసంగతి సమాచారమేమని విశ్వనాథుఁ డడుగఁగా తానా రాత్రి జరిగించిన చౌర్యవృత్తాంతమును జెప్పి, అప్పుడా స్త్రీ చేతినుండి గ్రహించిన నగయే యిదియని బాలకుఁడు తెలిపెను. ఆయుంగరము మూలమున తనతండ్రి జాడలు తెలిసికొనవచ్చునని పెద్ద యాశతో విశ్వనాథుఁడు దానిని భద్రముగ దాచి యుంచెను.

మఱునాఁడు ప్రొద్దున నె స్త్రీప్రతినిధుల విడిదికి నొక బాలుఁడువచ్చి, అచటి ముందునున్న ద్వారముల కడ తిరుగుచు నడయాడుచుండెను. ఆప్రాతఃకాలమున జరుగనున్న సభలకుఁ బోవు సన్నాహములో నక్కడివా రుండిరి. బాలకుని చర్యలు గనుగొని యనుమానపడుచున్న కొందఱుస్త్రీలు, వానిని, "నీవిచటికేల వచ్చితివి? నీకు కావలయును?" అని ప్రశ్నించిరి. "పార్వతమ్మగారున్నారా?" యని బాలకుఁ డడుగఁగా, "ఏపార్వతమ్మగారు?" అని వానిని ప్రశ్నించిరి. వారిమాటలయందు లక్ష్యము లేనివానివలెవాఁడు "మాపార్వతమ్మగారె!"యని చెప్పఁగా, కొందఱు స్త్రీలు నవ్విరి. "పార్వతమ్మగారెచటివారు? వారిదేదేశము?"అని యాయంగన లడిగినప్పుడు, "వారిచటివారె-తూర్పు పుట్టిల్లు, పడమట అత్తిల్లు!" అని బాలకుఁడు మాఱుపలికెను. "నీవామెను చూపింపఁగలవా?" యని వారడుగఁగా, "మీరామెను జూపించిన నేనును జూపించెదను" అని వాఁడనెను. "నీకామె యేమగును? నీవెప్పుడు ఆవిడను జూచినట్టు కనిపించదే!"యని వారనఁగా,"ఆవిడ మాఅమ్మ. నేనుమాత్రము చూడలేను!" అని పిల్లవాఁడు ప్రత్యుత్తరమిచ్చెను—ఈప్రసంగమునుబట్టి వాఁడు కొంటెవాఁడో పిచ్చివాఁడో యైయుండునని యాముదితలు నిర్ణయించుకొని, చోరబాలకులిట్లె సంచరింతురని వినియున్నారు కావున, వానిని రక్షకభటుల కప్పగింపవలెనని తలంచుచుండిరి.

ఈ సంభాషణము చెవులు సోకుచున్నను తాఁజదువు పత్రికమీఁదనే ధ్యానముంచుకొని దూరముననున్న యొకజవరాలు వలవని తక్కినవారిని వారించి, తన యొద్దకుఁబిల్లవానిని రమ్మనెను. వాఁడప్పుడా స్త్రీనిసమీపింపఁగా,"నిన్నెవరు పంపిరి? ఎందుకు వచ్చినావు?"అని వాని నామె మెల్లఁగనడిగెను. "నన్ను మానాన్న పంపినాఁడు—పార్వతమ్మగారికొఱకు" అని వాఁడు చెప్పిన సమాధానము నాజవరాలొక స్త్రీ వంకను పిల్లవాని వంకను సందియముతో పట్టించియుండును కాని, పార్వతీభాయిమాత్రము, ప్రియవియోగము మొదలు తానను నే పరమధర్మముగ గ్రహించి యుండుటచేత, నిఁక నాని కేదురుకొని, నెమ్మదితనముతో నింకను వానితో సంభాషించెను. పార్వతీభాయి లాలనకుఁ గలఁగిన బాలుఁడిపుడు సరియగు సమాధానము లిచ్చునటుల మాటాడఁదొడఁగెను. పిల్లవానిసంగతి విడిచిపెట్టి,తక్కినకాంతలు తమ పనులలోఁ దాముండిరి. పార్వతీభాయి సావకాశముగ వానితో ముచ్చటింపఁగలిగెను. ప్రసంగధోరణిని, ఆబాలుఁడు, తన్నుఁబెంచిన యాయన తననాయనయనియును, మిగుల దయగలవాఁడనియును, కొన్ని దినములక్రిందట తన్ను కొందఱు బాధింపఁగా, ఆయనయే తన్నురక్షించి తనయొద్ద నుంచుకొనెను. అప్పుడు వారిరువురికి నించుకొంత సంభాషణము జరిగెను.

పార్వ:—"ఐతే. నీవుచూపెదనన్న పార్వతమ్మను నీవానవాలు పట్టఁగలవా?"

బాల:—"పట్టలేకేమి!"

పార్వ:—"పార్వతమ్మను నేనే. ఇప్పుడేమి చెప్పెదవు?"

బాల:—"మీచేయి చూపించండి"

పార్వ:—"ఇదుగో నాచేయి"

బాల:—"ఎడమచేతివ్రేలికి ఉంగరము ఆనవాలున్నదే. ఉంగరమేదీ?"

పార్వ:—"అదియెవరో దొంగ ఈనుమ్యకెత్తుకొని పోయినాఁడు."

పార్వతికనుల కపుడు చోద్యముగ నొకరీతిని, ఆపిల్లవాఁడొకయుంగరము తన చొక్కాజేబునుండి తీసి చూపించెను. అది యామె పోగొట్టుకొనినదే! "ఇది నీదగ్గఱకెట్లు వచ్చినది?" అని యాతురతతో నాయంగన యడుగఁగా, పిల్లవాఁడు తానే దొంగిలించితిననియు, ఆసందర్భమున నె రక్షకభటులు తన్ను శిక్షించుచుండఁగా, తన నాయన యడ్డుపడి కాపాడెననియు, నాఁటినుండియు తాను దొంగతనము విడిచిపెట్టితిననియుఁ జెప్పెను.

తనపేరు వాసిరెని, వాని నాయనపేరును చెప్పుతెలిసి పార్వతీభాయి యడుగఁగా, "మీ పేరేయో... ... తెలియదనట" అని బాలుఁడు చెప్పెను. ... బహుమానమిచ్చి, పిల్లవాని నంపివేయుఁ జూచు పార్వతీభాయి తో వాఁడు "మీరు మాఅమ్మగారగు పార్వతమ్మగారైనచో ... లేద"ని పిల్లవాఁడు పలికి, ఆయనగారు ... తమనాయన అమ్మగారికై చెన్నపట్నము ... చేయుచున్నారని చెప్పెను! అందుచేత పార్వతీభాయి సంతోషము తటుకటుక నోట్టుకొనసాగి, యింకను వానితో నిట్లు ప్రసంగించెను.

పార్వ:—"మీనాన్నగారి నివాసస్థల మేమున్నది?"

బాల:—"కొండవీటి సీమ"

పార్వ:—"మీనాన్నగారితోఁ గలసి అమ్మగారి పేరు చెప్పితివి-దీనికి హేతువేమి?"

బాల:—"కోపమువచ్చుటచేత"-

పార్వ:—"మీనాయన మీఅమ్మగారిని వెదకించి యింక నేమనుకొను చున్నారు?"

బాల:—"మంచివారనిన్ని, త్వరలోఁగలసికొందు మనిన్ని చెప్పుచున్నారు."

ఈకడపటి వాక్యము వినవప్పటికి పార్వతి సంశయములు వీడిపోయెను. ఇన్నాళ్లకు భర్తసమాచారము తెలిసెనని యానారీమణి కానందాశ్రువులు కన్నులనుండి స్రవించెను. ముద్రికమూలమున రామాయణమునందువలెనే తనకును బతికిరి సమావేశము చోద్యముగఁ గలిగినందునకుఁ బార్వతి యానందపరవశ యయ్యెను. భర్త యిప్పుడు తిరిగి తనయందు సదభిప్రాయముగలిగి యుండుటకు పార్వతి మిగుల సంతసించెను. ఈమానినియె తాను వెదుకవచ్చిన పార్వతమ్మయని తెలిసికొనిన బాలకుఁ డంత, చిరకాలమునకుఁదల్లినిజూచిన పుత్రునివలెఁగన్నీరు రాల్చుచు, ఆమె పాదములమీఁద వ్రాలెను. పార్వతి సామ్మునపహరించిన నెపముగాఁ దాను సన్మార్గము చేరఁగలిగితినని బాలుఁడానాశ్వమతల్లితోఁ జెప్పి, యుంగరమామెకిచ్చి, దీవనలు వడసెను.

౧౦. వీడుకోలు

మ. ఇహపృథ్వీ... తుల్యనామ... ము రాముఁడు సీత ... కరంబులఁదాల్చి ... నరుఁగాక మున్న ... ముసం... చేసుకొ.

—భాస్కరరామాయణము.

దేశీయమహాసభ ముగిసిన మఱునాఁటి యుదయమున, అచ్చటి ... నగరమున నొక చిన్న సభ జరిగెను. ప్రముఖులలో చనేకులు కాకినాడ విడిచిపోవుటచేత, కొలఁదిమందితో నాసభ నలంకరించిరి. ఆసభ ముఖ్యోద్దేశము, ఐచ్ఛిక సేవకులలో శ్లాఘనీయముగఁ బనులు చేసినవారిని బహూకరించుటయె. సభామంటపము, సుందరపుష్పములతో నలంకరింపఁబడెను. శ్రీమతి సరోజినీదేవి యగ్రాసనాధిపత్యము వహించెను.

ఐచ్ఛికసేవాసంఘములో నెల్ల ప్రథమస్థాన మొకయువకుని కీయవలయునని సరోజినీదేవి వక్కాణించి దేశభక్తుని బిలిచి, వాని కతని పేరుతెలిపి వానిని గురించి కొన్నిసంగతులు చెప్పుమనికోరెను. దేశభక్తుఁడంత నీయువకుఁడు ఆంధ్రుఁడగుటయెకాక,తన సొంతదేశమగు గుంటూరుమండలపువాఁ డగుటకును దా నుప్పొంగుచున్నానని పలికి యిట్లుపన్యసించెను.

"కొండవీడు పూర్వపురాజ్యములలోఁ జేరెన్నికగన్నను దురదృష్టవశమున నేఁటివారిచే నాప్రాంతపువారనాగరికులని భావింపఁబడుచున్నారు. ఇది సత్యము గాదు. నిజమగు నాగరకతను పైమెఱుఁగులనుబట్టికాక, ఆత్మగుణములనుబట్టియె నిర్ణయింపవలయును. కొండవీటిసీమనివాసియగు విశ్వనాథము విద్యాధికతచేతను, దేశహితైకకార్యదీక్షచేతను నొప్పెడివాఁ డయ్యెను కొన్నికుటుంబసందర్భములచేత బోల్పూరు శాంతినికేతనముఁజేరి, యచట దైవానుగ్రహమువలనను, ఆంధ్రదాసుగారి సుబోధములమునను మరల నాత్మశాంతి గాంచి యిప్పుడు స్వదేశమునకుఁ బోవుచున్నాఁడు.

"మాకుమధ్యమందలి కాకినాడపట్టణమున దేశీయసభాసమావేశ సందర్భమున దేశసేవ చేయఁగోరి విశ్వనా

వారిసొత్తులను గాపాడుచుండువా రైచ్ఛికభటులే. వీరి లోఁ బెక్కండ్రు బాలురు. దర్బలువిద్యాలయమునందును, చిత్ర ములు మాడవలయునని యును నొక్కొక్కభటుఁడును, తన కార్యభారము నగ్గివానిమీఁద నైచి, పోవుచుండును. ఈమాత్రము సందుకై చేచియుండు చోరున కది మంచి సమయము. కాని యట్టి సమయమున విశ్వనాథుని సహ కారము నటుబోడకట్టును పేరున ఉద్యోగము లేకున్నను, పరిశ్రమమునకు మాత్రము వాయిదాకుఁడు ఏవైచ్ఛిక భటు నికిని దీసిపోడు. అతని సహాయమున నెందఱో తల్లులు దారితప్పిపోయిన పిల్లలను దిరిగి కలసికొని, వానికి దీవనలిడిరి. ఏమఱియున్న జవ్వనిమెడలోనినగ సంగ్రహిం పనూనిన యేచోరుని నిక్షేతయు విశ్వనాథుని కనులఁగప్ప లేకుండును. తొందరతోఁ బారవైచుకొనిన వస్తువులు విశ్వనాథము సాహాయ్యమునవలనఁ దమకు లభింపఁగా, జనులు సంతోషమున నిస్సందుచుండురు. కావున నైచ్ఛి కభటులు, అనుక్షణమును విశ్వనాథము చేయుచుండు సంఘసేవాకార్యము గన్నులారచూచి, తమవాఁడు కాకు న్నను తమవాఁడె యని, వానియెడ సత్యాదరబుద్ధివహిం చియుండురు.

సభజరిగిన దినములలో గాంధినగర రక్షకత్వమును దొరతనమువా రీవైచ్ఛికభట సమూహమునకే వదలిరి. రేయుంబవళ్లు వంతులువేసికొని వైచ్ఛికభటులె యా ప్రదేశమునుగాచి, మొత్తముమీఁద నెంతో శ్లాఘనీయ ముగఁ దమ కృత్యములు నెఱవేర్చిరి.

